క్లుప్తంగా

రైతు భరోసా కేంద్రాల తనిఖీ

దొనకొండ: మండలంలోని చందవరం, రామాపురం రైతు భరోసా కేంద్రాలను మండల వ్యవసాయాధికారి ఎస్.లక్ష్మీనారాయణ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది రబీ సీజన్‌లో 656 మంది రైతులు 1556 ఎకరాల్లో సాగు చేసిన వివిధ పంటలను వ్యవసాయ సహాయకులు, గ్రామ సర్వేయర్లు, రెవెన్యూ అధికారులతో కూడిన బృందాలు సందర్శించి ఈ–క్రాప్ నమోదు చేశారు. ఆయా సచివాలయాల్లో ఈ–క్రాప్ నమోదు జాబితాను ఉంచారు. పొరపాట్లు ఉంటే రైతు భరోసా కేంద్రాల్లో తెలియజేయాలని రైతులకు ఏఓ సూచించారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

మార్కాపురం టౌన్: మండల పరిధిలోని రాయవరం, కోమటికుంట, తిప్పాయపాలెం సబ్‌స్టేషన్‌లో లైన్‌ల మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని, ప్రజలు సహకరించాలని ఏఈ సుబ్బారాయుడు కోరారు. వేములకోట, కోట్టాలపల్లి, నికరంపల్లి, చింతగుంట్ల, కోలభీమునిపాడు, జమ్మనపల్లి తదితర గ్రామాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

శనగల కొనుగలు కేంద్రం ప్రారంభం



పూజలు చేస్తున్న ఏఓ చంద్రశేఖర్

తర్లుపాడు: స్థానిక రైతు భరోసా కేంద్రంలో శుక్రవారం శనగల కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయాధికారి చంద్రశేఖర్ ప్రారంభించారు. ఒంగోలు మార్క్‌ఫెడ్ సహకారంతో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని రైతులు ఉపయోగించుకోవాలని కోరారు. తేమ శాతం 14 లోపు ఉండాలని, క్వింట శనగల మద్దతు ధర ప్రభుత్వం 5,335 రూపాయలు ప్రకటించిందని, దళారులకు అమ్ముకోవద్దని సూచించారు. పీఏసీఎస్ అధ్యక్షుడు కుందూరు సత్యనారాయణరెడ్డి, సూపర్‌వైజర్ కృష్ణప్రసాద్, వ్యవసాయ సహాయ మండలి అధ్యక్షుడు వెలుగు వెంకటేశ్వర్లు, తర్లుపాడు సీఈఓ చిన్న కాశయ్య పాల్గొన్నారు.

మృతుడి బంధువుల ఆందోళన

మార్కాపురం టౌన్: పట్టణంలో గురువారం రాత్రి చెరువు కట్టపై యాక్సిడెంట్‌లో మృతి చెందిన మద్దిరెడ్డి రామకృష్ణారెడ్డి బంధువులు తమకు న్యాయం చేయాలని కోరుతూ శుక్రవారం సాయంత్రం పట్టణ పోలీసుస్టేషన్ ఎదుట ఆందోళన చేశారు. నిందితులను వెంటనే అరెస్టు చేయాలని కోరారు. నిందితులను అరెస్టు చేస్తామని టూటౌన్ ఎస్‌ఐ సువర్ణ, రూరల్ ఎస్‌ఐ సుమన్లు మృతుడి బంధువులకు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

విద్యార్థులకు పరీక్ష అట్టల పంపిణీ



పరీక్ష అట్టలు అందుకుంటున్న విద్యార్థినులు

కొమరోలు: మండలంలోని రాజుపాలెం కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో 10వ తరగతి చదువుతున్న బాలికలకు శుక్రవారం పరీక్ష అట్టలు పంపిణీ చేశారు. వాసవీ క్లబ్ రీజనల్ చైర్మన్ మాగులూరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో పరీక్ష అట్టలు పంపిణీ చేశారు. 10వ తరగతి పరీక్షల్లో విద్యార్థినులు చక్కగా చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. స్పెషల్ ఆఫీసర్ రోజ్ సులోచన, వెంకటరమణ పాల్గొన్నారు.

విద్యాభివృద్ధే లక్ష్యం

కొనకనమిట్ల: విద్యాభివృద్ధే లక్ష్యంగా ఉపాధ్యాయులు విద్యాబోధన చేయాలని ఎంఈఓ ఎస్‌కే డాంగేషరీఫ్ అన్నారు. శుక్రవారం మండలంలోని గొట్లగట్టు కేజీబీవీ, హిందూ ప్రాథమిక పాఠశాలలను ఆయన సందర్శించారు. ఉపాధ్యాయులు ఉదయం, సాయంత్రం విధిగా సమయపాలన పాటించాలని స్పష్టం చేశారు. 10వ తరగతి చదువుతున్న కేజీబీవీ బాలికలతో ఆయన మాట్లాడారు. పబ్లిక్ పరీక్షలను దృష్టిలో పెట్టుకుని మంచి మార్కులు తెచ్చుకోవాలని సూచించారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటేస్తున్నారా..జర భద్రం!



వైఎస్సార్ సీపీ కార్యకర్తలకు అవగాహన కల్పిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఏఎస్పీ శ్రీధర్‌రావు

దర్శి టౌన్: తూర్పు రాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్ ఈ నెల 13వ తేదీ సోమవారం బ్యాలెట్ పేపర్ విధానంలో జరగనుంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటింగ్ విధానం సార్వత్రిక ఎన్నికల ఓటింగ్‌కు భిన్నంగా ఉంటుంది. సార్వత్రిక ఎన్నికల్లో గుర్తులు ఉంటాయి. ఓటు వేసేందుకు ఈవీఎంలు వినియోగిస్తారు. ఇక స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం బ్యాలెట్ పేపర్ విధానం ఉంటుంది. ఇక్కడ ఓటర్లు తమకు ఇష్టమైన అభ్యర్థికి కేటాయించిన గుర్తుపై స్వస్తిక్ సింబల్ ముద్ర వేస్తారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో గుర్తులు ఉండవు. అభ్యర్థుల పేర్లు మాత్రమే ఉంటాయి. పేరు ఎదురుగా మొదటి ప్రాధాన్యం ఓట్లు వేయాల్సి ఉంటుంది. అలా కాకుండా అక్షరాలు, టిక్‌లు, ముద్రలు వేస్తే ఆ ఓట్లు చెల్లవు. సాధారణ ఎన్నికల్లో ఓటరు ఒకరికే ఓటు వెయ్యాల్సి ఉంటుంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరు ప్రాధాన్యం క్రమంలో అబ్యర్థులందరికీ ఓటు వేయవచ్చు. ఓటు ఎలా వెయ్యాలి.. ఎలా వేయకూడదో అవగాహన కల్పించేందుకు ఎన్నికల కమిషన్ ప్రత్యేక పోస్టర్లు రూపొందించింది. ఓటు విధానంపై మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు స్వీప్ పద్ధతిలో కార్యక్రమాలను అధికార యంత్రాంగం నిర్వహించింది

ఓటు ఇలా వేయాలి?

ఎన్నికల యంత్రాంగం అందుబాటులో ఉంచిన వంగ పూత (వైలెట్) రంగు స్కెచ్ పెన్‌తోనే ఓటు (నంబర్) వేయాలి. ఇతర పెన్నులతో వేయకూడదు. ఓటరు తాను నిర్ణయించుకున్న అభ్యర్థి పేరు ఎదురుగా ఉన్న గడిలో అంకె (నంబర్) మాత్రమే వెయ్యాలి. ఒక ఓటరు తనకు నచ్చిన అభ్యర్థులకు తాను ఇవ్వదల్చుకున్న ప్రాధాన్యం నంబర్‌ను అభ్యర్థుల పేర్ల ఎదురుగా ఉన్న గడుల్లో ఇవ్వొచ్చు. అభ్యర్థి పేరుకు ఎదురుగా ఉన్న గడిలో ఇంగ్లిష్ అంకెలు 1, 2, 3 వేయాలి.

ఇలా వేస్తే చెల్లదు

ఒకే అంకె (నంబర్) ఇద్దరు అభ్యర్థులకు వేయకూడదు. ఒక అభ్యర్థికి ప్రాధాన్యం ఓటు అంకెలో వేసి మరొకరికి ముద్ర వేయకూడదు. ప్రాధాన్యం ఓటు అంకెల్లో కాకుండా అక్షరాల్లో రాయకూడదు. అభ్యర్థి ఎదురుగా గడిలో అంకె బదులుగా రైట్, ఇంటూ ఇలా ఏ టిక్కూ వేయకూడదు. అభ్యర్థి పేరు ఎదురుగా ఉన్న గడిలోనే ఓటు వెయ్యాలి. రెండు గడుల్లో సగం సగం వచ్చేలా వేయకూడదు.

దొనకొండ: మండల సచివాలయ కన్వీనర్ గుంటు పోలయ్య ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా శుక్రవారం పలు గ్రామాల్లో పర్యటించారు. ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ ఆదేశాల మేరకు తాను గ్రామాల్లో పర్యటిస్తున్నట్లు పేర్కొన్నారు. ఏ గ్రామంలో ఎంతమంది గ్రాడ్యుయేట్స్ ఉన్నారో తెలుసుకుని మొదటి ప్రాధాన్యం ఓటు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్‌ప్రసాదరెడ్డికి వేయాలని కోరారు. ఆయన వెంట గ్రామ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

గిద్దలూరు రూరల్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరచిన ఎమ్మెల్సీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మండలంలోని నరవ సర్పంచి బండి శ్రీనివాసులు ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ నాయకులు ప్రచారం చేశారు. తూర్పురాయల సీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్‌ప్రసాద్ రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖరరెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు రామచంద్రయ్య, కుమారస్వామి పాల్గొన్నారు.

కురిచేడు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరచిన ఎమ్మెల్సీ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని జెడ్పీటీసీ నుసుం వెంకట నాగిరెడ్డి నాయకులతో కలిసి శుక్రవారం ప్రచారం చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు చూసి ఎమ్మెల్సీ అభ్యర్థులకు తొలి ప్రాధాన్యం ఓట్లు వేసి గెలిపించాలని ఆయన ఇంటింటికీ వెళ్లి అభ్యర్థించారు. ఆయన వెంట పోలెబోయిన పెద్ద పెద్దయ్య, ఎన్వీ నాగిరెడ్డి, షేక్ మౌలాలీ, వెలుతుర్ల ఏడుకొండలురెడ్డి, నుసుం సత్యనారాయణరెడ్డి, వడ్డె రమేష్, మాలపోలు జక్రయ్య, అంకె కృష్ణ, ప్రచార కమిటీ అధ్యక్షుడు కోలా సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

దర్శి నియోజకవర్గంలో 6,868 గ్రాడ్యుయేట్, 425 టీచర్ ఓటర్లు ఉన్నారు. వారు ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఆయా మండలాల్లో పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేశారు.

మండలం	గ్రాడ్యుయేట్ ఓటర్ల సంఖ్య	టీచర్ ఓటర్ల సంఖ్య
దర్శి	3043	256
తాళ్లూరు	794	58
దొనకొండ	952	27
కురిచేడు	813	46
ముండ్లమూరు	1266	38
మొత్తం	6,868	425

మార్కాపురం టౌన్: ఈ నెల 13న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ గ్రాడ్యుయేట్ అభ్యర్థి పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి చంద్రశేఖర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ శుక్రవారం మండలంలోని బొడిచెర్ల, బూపతిపల్లి గ్రామాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు విస్తృతంగా ప్రచారం చేశారు. లయోలా చెంచిరెడ్డి, మండల సచివాలయం కన్వీనర్లు పొందుగుల శ్రీనివాసరెడ్డి, దేవెండ్ల పెద్ద మల్లయ్య, సుబ్బారెడ్డి, భవనం వెంకటరామిరెడ్డి ప్రచారంలో పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్ట బందోబస్తు

అదనపు ఎస్పీ శ్రీధర్‌రావు

మార్కాపురం: ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ఈ నెల 13న పోలీస్ బందోబస్తు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేస్తున్నామని జిల్లా అదనపు ఎస్పీ శ్రీధర్‌రావు తెలిపారు. శుక్రవారం ఆయన పట్టణంలోని పోలింగ్ కేంద్రాలైన బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలను సందర్శించారు. సెక్యూరిటీ పాయింట్ వ్యూలో బందోబస్తు ఎలా ఏర్పాటు చేయాలో పరిశీలించినట్లు తెలిపారు. మొత్తం 2 పోలింగ్ స్టేషన్‌ల పరిధిలో 9 లోకేషన్స్‌లో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల రోజు ఎటువంటి గొడవలు, అల్లర్లు జరగకుండా బందోబస్తు పట్టణంలో, పోలింగ్ కేంద్రాల వద్ద పెడుతున్నామన్నారు. ప్రజలు కూడా తమకు సహకరించాలని కోరారు. పోలింగ్‌కు అంతరాయం కలిగించినా, గొడవలు చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని ఏఎస్పీ హెచ్చరించారు. ఈయన వెంట సీఐ భీమానాయక్, టూటౌన్ ఎస్‌ఐ సువర్ణ ఉన్నారు.

వైఎస్సార్ సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలి

● ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి

కురిచేడు: ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులు పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించేలా నాయకులు పనిచేయాలని దర్శి ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక గుంటక నాసరరెడ్డి కల్యాణ మండపంలో కార్యకర్తలు, నాయకులు, వలంటీర్లతో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ, పట్టభద్రుల ఓటర్లను పోలింగ్‌కు వచ్చేలా అందరం కలిసి చర్యలు చేపట్టాలని కోరారు. ఈ ఎన్నికలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని గుర్తుచేశారు. గ్రామాల వారీగా ఓటర్ లిస్టు దగ్గర పెట్టుకుని ఓటర్లు ఎవరైనా ఇతర ప్రాంతాల్లో ఉంటే వారికి ముందుగానే సమాచారం ఇచ్చి పోలింగ్ నాటికి స్వగ్రామాలకు పిలిపించాలని సూచించారు. జగనన్న పాలనలో అందుతున్న సంక్షేమ పథకాలు వివరించి ఓట్లు అభ్యర్థించాలని కోరారు. విశాఖపట్నంలో జరిగిన గ్లోబల్ సమ్మిట్ ద్వారా ఆరు లక్షల మందికి ఉద్యోగాలు వస్తున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి స్పష్టం చేశారు. నాయకులు మేరువ సుబ్బారెడ్డి, జిల్లా సాంస్కృతిక విభాగం కన్వీనర్ షేక్ సైదా, ఏఎంసీ ఉపాధ్యక్షుడు కేసనపల్లి నాగేశ్వరరావు, కురిచేడు, కల్లూరు సర్పంచ్‌లు కేసనపల్లి కృష్ణయ్య, ఎస్.రామకృష్ణ, ఎంపీటీసీ కానాల శివారెడ్డి, వైవీ సుబ్బయ్య, వరికూటి వెంకటేశ్వర్లు, వెంకటనారాయణ, పెండ్యాల గుర్నాథం, కొలూరి నరసింహులు, గొట్టిపాటి బాలకోటయ్య, కర్నాటి వెంకటరెడ్డి, ముక్తిపూడి కిరణ్‌బాబు, చౌడయ్య పాల్గొన్నారు.

ఎస్‌సీ కాలనీ ప్రజల సమస్యను పరిష్కరిస్తా స్థానిక ఎస్‌సీ కాలనీలో నివాసం ఉంటున్న ప్రజలు వెంటనే ఖాళీ చేసి వెళ్లాలని అధికారులు నోటీసులు ఇచ్చారని ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్‌కు చెప్పారు. 30 ఏళ్లుగా ఇక్కడే ఉంటూ కూలి పనులు చేసుకుని జీవిస్తున్నామని ఆయనకు తెలిపారు. దీనికి వెంటనే స్పందించిన ఆయన ఇరిగేషన్ మంత్రితో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

దర్శి: ఎమ్మెల్సీ ఉపాధ్యాయ, పట్టభద్రుల అభ్యర్థులైన పర్వతరెడ్డి చంద్రశేఖరరెడ్డి, పేర్నాటి శ్యామ్ ప్రసాద్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీలో గెలిపించాలని ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ కోరారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్సీ ఎన్నికలపై శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్సీలను గెలుపించుకోవడంలో పార్టీ శ్రేణులు విశేష కృషి చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కుల మతాలకు అతీతంగా అన్నీ కులాల వారికి సమన్యాయం చేస్తున్నారని చెప్పారు. మద్దిశెట్టి శ్రీధర్ పాల్గొన్నారు.

మార్కాపురం: ఎమ్మెల్సీ ఎన్నికల సమయం దగ్గర పడుతుండటంతో పట్టణంలోని వార్డుల్లో వైఎస్సార్ సీపీ నేతలు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. శుక్రవారం 9వ బ్లాక్‌లో కౌన్సిలర్లు సిరాజ్, కొత్త కృష్ణ, చెన్నకేశవ స్వామి దేవస్థానం ధర్మకర్త అర్జున్‌రావులు, కౌన్సిలర్లు రంగలక్ష్మమ్మ, నాగఅరుణ, షేక్షావలి, వనజాక్షి, వైస్ చైర్మన్ అంజమ్మ, కరీంబాషా, దూదేకుల ప్రసాద్, రోజ్ లిడియా, మారంరెడ్డి కిట్టు, వెంకటరెడ్డి, హరిహరరావు, మున్వర్ ఇస్మాయిల్, ఇమ్రాన్, సురేష్ పాల్గొన్నారు.

బేస్తవారిపేట: స్థానిక దర్గా కొండపై శ్రీనివాస కల్యాణ మండపంలో ఎమ్మెల్సీ ఎన్నికలపై నియోజకవర్గ స్థాయిలో శనివారం ఉదయం 10.30 గంటలకు సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే అన్నా రాంబాబు తెలిపారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, రీజనల్ కో ఆర్డినేటర్ బాలినేని శ్రీనివాసరెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ అభ్యర్థి పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, టీచర్స్ అభ్యర్థి పర్వతనేని చంద్రశేఖరరెడ్డిలు హాజరవుతున్నారన్నారు. ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైఎస్సార్ సీపీ అనుబంధ విభాగాల నాయకులు పాల్గొనాలని కోరారు.

తాళ్లూరు: వైఎస్సార్ సీపీ బలపరచిన గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులు పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిలకు మొదటి ప్రాధాన్యం ఓటు వేసి మంచి మెజార్టీతో గెలిపించాలని సొసైటీ మాజీ డైరెక్టర్ జీవీ శ్రీనివాసరెడ్డి కోరారు. జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే శివప్రసాద్‌రెడ్డి ఆదేశాల మేరకు బెల్లంకొండవారిపాలెం పంచాయతీలో శుక్రవారం ప్రచారం చేశారు.

ముండ్లమూరు: ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ మండల సచివాలయాల కన్వీనర్ మేడికొండ జయంతి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుంకర బ్రహ్మారెడ్డిలు మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం ప్రచారం చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్‌ప్రసాదరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి చంద్రశేఖరరెడ్డిలను గెలిపించాలని ఓటర్లను కలిసి బ్యాలెట్ నమూనాను చూపించి మొదటి ప్రాధాన్యం ఓటు వేయాలని కోరారు. మారెళ్ల, శంకరాపురం, గంగనపాలెం గ్రామాల్లో ప్రచారం చేశారు.

యర్రగొండపాలెం: తూర్పు రాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ బలపరచిన అభ్యర్థులు శ్యాంప్రసాద్‌రెడ్డి, చంద్రశేఖరరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ నేతలు కోరారు. శుక్రవారం వైపాలెంలో ప్రచారం చేశారు. ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్, జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, మండల కన్వీనర్ కె.ఓబుల్‌రెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ సయ్యద్ జబీవుల్లా, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ షాబీర్‌బాషా పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

సేంద్రియ ఎరువులు ఉపయోగించాలి

● ఆత్మ పీడీ అన్నపూర్ణమ్మ



మిరపలో సస్యరక్షణ గురించి వివరిస్తున్న పీడీ అన్నపూర్ణమ్మ

కురిచేడు: తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడులు సాధించాలంటే సేంద్రియ ఎరువులు ఉపయోగించాలని జిల్లా వనరుల కేంద్రం అధికారి కె.అన్నపూర్ణమ్మ సూచించారు. శుక్రవారం ఆమె మండలంలోని బోధనంపాడు, పెద్దవరం, పడమరవీరాయపాలెం,పొట్లపాడు గ్రామాల్లో పర్యటించి పంటపై రైతులకు అవగాహన కల్పించారు. సేంద్రియ ఎరువులు ఎక్కువగా వినియోగించి రసాయన ఎరువులు తగ్గించి భూమిలోని సారవంతమైన నేలను కాపాడాలని పేర్కొన్నారు. వానపాముల ఎరువుల్లో ఎక్కువ పోషకాలు ఉంటాయని, విరివిగా సేంద్రియ ఎరువులు వాడాలన్నారు. రైతులు మిరప తోటల్లో దోమ నివారణకు పసుపు, బ్లూ జిగురు అట్టలు ఉపయోగించి దోమ ఉధృతిని తగ్గించుకోవచ్చన్నారు. ఆమె వెంట మండల వ్యవసాయాధికారి ప్రకాష్ రావు, వీఏఏలు పాల్గొన్నారు.

కాఫీ విత్ క్లాప్ మిత్ర



కార్మికులతో కలిసి కాఫీ తాగుతున్న కార్యదర్శి

కంభం: కంభం–1 సచివాలయంలో శుక్రవారం ఉదయం కాఫీ విత్ క్లాప్ మిత్ర కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు పారిశుధ్య కార్మికులతో ఫ్రెండ్లీ నేచర్ ఏర్పడేలా ఈ కార్యక్రమాన్ని ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్నట్లు కార్యదర్శి బ్రహ్మయ్య తెలిపారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని కోరారు.


గిద్దలూరు రైల్వే స్టేషన్ అభివృద్ధికి కృషి

గిద్దలూరు రూరల్: స్థానిక రైల్వే స్టేషన్ అభివృద్ధి కోసం కృషి చేస్తానని గుంటూరు డీఆర్‌ఎం రామకృష్ణ అన్నారు. అమృత్‌భారత్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక రైల్వే స్టేషన్‌ను గుంటూరు డీఆర్‌ఎం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రయాణికులు పలు సమస్యలను వివరించారు. పాములపల్లె గేటు, రాచర్ల గేటు వద్ద గేటు వేసే సమయంలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గుంటూరు తిరుపతి రైలును చెన్నై వరకు పొడిగించాలని కోరారు. గుంటూరు నుంచి గిద్దలూరు మధ్యలో జరుగుతున్న డబుల్ రైలు మార్గం పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా డబుల్ రైలు మార్గానికి అనుసంధానంగా అధునాతంగా నిర్మించబోయే స్టేషన్ గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. స్టేషన్‌లో రైలు వచ్చే సమయంలో ప్రయాణికులకు రైలు వివరాలను కచ్చితంగా తెలియజేయాల్సి ఉంటుందని సిబ్బందిని సూచించారు. ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. కార్యక్రమంలో ఆయన వెంట డిప్యూటీ సీఈ నోవెల్, డీఈఎన్ గౌతం, ఏడీఎన్ సుధాకర్‌రావు, ఆర్‌పీఎఫ్ సీఐ భాస్కర్, ఎస్‌ఐ జనార్దన్, ఏఎస్‌ఐ నాగభూషణం, సిబ్బంది ఉన్నారు.

మత్తు పదార్థాలకు బానిస కావొద్దు

దర్శి: యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారవద్దని సీఐ రామకోటయ్య సూచించారు. సంకల్పం కార్యక్రమంలో భాగంగా స్థానిక ఝాన్సీ కళాశాలలో డ్రగ్స్, మత్తు పదార్థాలపై శుక్రవారం అవగాహన సదస్సు జరిగింది. ఎస్పీ మలికాగర్గ్ ఆదేశాల మేరకు నిర్వహించిన కార్యక్రమంలో సీఐ రామకోటయ్య మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థి దశలోనే మత్తుకు బానిసలవుతున్నారని చెప్పారు. చెడు ఆలోచనలు మానుకుని క్రమశిక్షణతో మంచి నడవడికతో నడవాలని సూచించారు. అనంతరం మత్తు పదార్థాలకు బానిసవ్వమని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఎస్‌ఐ రామకృష్ణ, ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

మూడు కిలోల కణితి తొలగింపు



కడుపులో తొలగించిన కణితి

మార్కాపురం టౌన్: పట్టణంలోని శ్రావణి హాస్పిటల్లో శుక్రవారం గైనకాలజిస్ట్, వైఎస్సార్ సీపీ కౌన్సిలర్ డాక్టర్ చెప్పటి కనకదుర్గ తన వైద్యశాలకు కడుపు నొప్పితో వచ్చిన మహిళను పరీక్షించి కడుపులో ఉన్న మూడు కిలోల కణితి తొలగించారు. డాక్టర్ కనకదుర్గ మాట్లాడుతూ సుమారు 45 ఏళ్ల మహిళ కడుపు నొప్పి, తీవ్ర రక్తస్రావంతో బాధపడుతూ తన దగ్గరికి వచ్చిందని, స్కానింగ్ ద్వారా లోపల ఉన్న చెడు గడ్డను గుర్తించి ఆపరేషన్ ద్వారా తొలగించినట్లు తెలిపారు. గర్భంలో ఏదైన సమస్య వస్తే వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్స చేయించుకోవాలని ఆమె సూచించారు.

ఘనంగా సరస్వతీ దేవి విగ్రహ ప్రతిష్ఠ




సరస్వతి విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తున్న ఎంఈఓ ఆంజనేయులు

యర్రగొండపాలెం: మండలంలోని కొలుకుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సరస్వతీదేవి విగ్రహ ప్రతిష్ఠ ఘనంగా నిర్వహించారు. పాఠశాల పూర్వ విద్యార్థి ఆ గ్రామ మాజీ సర్పంచ్ యక్కలి అప్పారావు విగ్రహాన్ని అందజేశారు. విద్యార్థులు రాగి జావ తాగడానికి యర్రగొండపాలేనికి చెందిన ఇమ్రాన్‌ఖాన్ రూ.2500 విలువైన 100 స్టీల్ గ్లాసులు పాఠశాలకు అందజేశారు. దాతలను ఎంఈఓ పి.ఆంజనేయులు సన్మానించారు. కాంప్లెక్స్ చైర్మన్ బాలు నాయక్, హెచ్‌ఎం లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు రామిరెడ్డి, బాలచంద్ర, హనుమానాయక్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో తిరునాళ్ల

కురిచేడు: మండలంలోని బోధనంపాడులో వేంచేసి ఉన్న వీరాంజనేయ స్వామి, స్థానిక కోనవల్లభరాయ స్వామి కొండపై వేంచేసి ఉన్న గోపయ్య సమేత లక్ష్మీతిరుపతమ్మ తిరునాళ్లను శుక్రవారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు ఉదయం నుంచి స్వామి వారులకు పొంగళ్లు నైవేద్యం చేసి సమర్పించారు. వీరాంజనేయస్వామికి అభిషేకం, ఆకుపూజ చేశారు. భక్తుల సౌకర్యార్థం అన్నదానం ఏర్పాటు చేసినట్లు ఆలయ ధర్మకర్త లక్కాకుల చిన్న వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం రాత్రికి సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.



స్వామి వారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్



పూజలు చేస్తున్న భక్తులు

ఆంజనేయస్వామికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

బోధనంపాడులో జరుగుతున్న ప్రసన్నాంజనేయస్వామి తిరునాళ్ల సందర్భంగా దర్శి శాసనసభ్యుడు డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ స్వామి వారిని శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యేకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. గ్రామ నాయకులు, ఆలయ ధర్మకర్త లక్కాకుల చిన్న వెంకటేశ్వర్లు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. వేమా చిన్న ఆంజనేయులు, ఆకుల కోటయ్య, వేమా శరత్, వేమా స్వాములు పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
మార్కాపురం బజారు బ్రాంచి-12918, మార్కాపురం, ప్రకాశం జిల్లా- 523316.

ఋణగ్రహీతకు డిమాండ్ నోటీసు

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం-2002 సెక్షన్ 13(2) క్రింద జారీ చేయబడిన నోటీసు)

ఋణగ్రహీత యొక్క పేరు & చిరునామా: శ్రీ బత్తుల వెంకటేశ్వర్లు, తండ్రి: రాజన్న, మెయిన్‌రోడ్, దూపాడు (పో)(గ్రా), త్రిపురాంతకం (మం), ప్రకాశం జిల్లా-523330. శ్రీ బత్తుల వెంకటేశ్వర్లు, తండ్రి: రాజన్న, యుపిపిఎస్ స్కూల్, ఎర్రపాలెం, పుల్లలచెరువు మండలం, ప్రకాశం జిల్లా-523328. చెల్లించవలసిన బకాయి మొత్తము : ది.21.02.2023 తేదీనాటికి రూ.10,28,668/- (అక్షరాల పది లక్షల ఇరవై ఎనిమిది వేల ఆరు వందల అరవై ఎనిమిది రూపాయలు మాత్రమే). సదుపాయం యొక్క స్వభావం: HL A/c No: 31741718520. డిమాండ్ నోటీసు తేది: 22.02.2023 ఆస్తి యొక్క షెడ్యూలు: ఐటమ్-1: ప్రకాశం జిల్లా రిజిస్ట్రేషన్, మార్కాపురం సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్, మార్కాపురం మునిసిపాలిటీ మరియు వర్కర్స్ కాలనీ, మార్కాపురం, అరుణోదయ స్కూల్ దగ్గర, తర్లుపాడు రోడ్డు, సర్వే నెం.415, నమోదు డోర్ నెం.1-203-డి-95-బి-4 నందు రిజిస్టర్డ్ బహుమతి దస్తావేజు నెం.7736/2010, తేది: 12-10-2010 ద్వారా మార్కాపురం నివాసి శ్రీ బత్తుల వెంకటేశ్వర్లు, తండ్రి: రాజన్నకు చెందిన 96.66 చ॥గ॥ విస్తీర్ణమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు: తూర్పు: శ్రీమతి బత్తుల రాజ్యలక్ష్మి యొక్క స్థలము (ఎగ్రికల్చర్‌కు చెందిన స్థలము); దక్షిణం: శ్రీ కొడమల నాగభూషణం యొక్క స్థలము; పడమర: రోడ్డు; ఉత్తరం: రోడ్డు.

పైన చెప్పబడిన ఋణగ్రహీత / హామీదారులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మార్కాపురం బజారు బ్రాంచి వారి నుండి ఋణాలు పొంది ఉన్నారు. సదరు ఋణమునకు వారి పేర్ల ఎదుట తెలిపిన పైన పేర్కొన్న ఆస్తిని హామీగా ఇచ్చియున్నారు. ఋణము యొక్క నియమ నిబంధనలను అనుసరించి ఋణము సకాలంలో చెల్లించకపోవుటచే సదరు ఖాతాను రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నియమనిబంధనల ప్రకారము నిరర్థక ఖాతాగా పరిగణించబడినది. అందుచే మీరు తనఖా పెట్టిన ఆస్తులపై చర్యలు తీసుకొనుట కొరకు బ్యాంకు వారు రిజిస్టరు పోస్టు ద్వారా పంపిన డిమాండ్‌నోటీసుకు సంబంధించిన తిరుగు రశీదుల యందు ఋణగ్రహీత / హామీదారుల సంతకములు (సరిగా) లేనందున / లేదా డిమాండ్ నోటీసు వాపసు పంపినారు. ఇందుమూలముగా పత్రికా మూలకముగా మీకు ఈ నోటీసు జారీ చేయడమైనది. కావున సదరు ఋణగ్రహీత / హామీదారులు పైన పేర్కొన్న బకాయి మొత్తములను నోటీసు తేది నుండి 60 రోజులలోగా వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా చెల్లించవలసినదిగా కోరడమైనది. లేని పక్షంలో పైన పేర్కొన్న చట్టంప్రకారము బ్యాంకు బకాయిని రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమగుతుంది.

తేది : 22-02-2023 | సం/- అధీకృత అధికారి,
ప్రదేశం : మార్కాపురం | స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

Union Bank యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
పూసూరు బ్రాంచ్, పూసూరు
ప్రకాశం జిల్లా, E Mail: ubin0804517@unionbankofindia.bank

ఇ-వేలం అమ్మకం ప్రకటన (స్థిరాస్తి అమ్మకం కొరకు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ వేలం అమ్మకం నోటీసు

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ సాధారణ ప్రజానీకానికి మరియు "ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)"లకు ప్రత్యేకంగా తెలుపునది ఏమనగా, సెక్యూర్డు క్రెడిటర్ తనఖాలో / ఛార్జీలో ఉన్న దిగువ తెలిపిన స్థిరాస్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పూసూరు బ్రాంచ్ (సెక్యూర్డ్ క్రెడిటర్) అధీకృత అధికారిచే దిగువ ఋణగ్రహీతలు & హామీదారుల నుండి లాంఛనాత్మకంగా స్వాధీనం తీసుకొనబడినవి, వాటిని సెక్యూర్డు క్రెడిటర్ "ఎక్కడ ఉన్నది అలాగే" "ఏది ఉంటే అది & ఎక్కడ ఏది ఉన్నా అలాగే" పద్ధతిలో తేది.28.03.2023 న యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పూసూరు బ్రాంచ్‌కు చెల్లించవలసిన బకాయి సొమ్ము తేది.30.09.2022 నాటికి రూ.17,62,713.27 పై (అక్షరాల పదిహేడు లక్షల అరవై రెండు వేల ఏడు వందల పదమూడు రూపాయల ఇరవై ఏడు పైసలు మాత్రమే) + వడ్డీ & ఇతర ఖర్చులతో సహా సదరు మొత్తం

ఋణగ్రహీత(లు)/సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు):

1. మెస్సర్స్ శ్రీ వెంకట సాయి ట్రేడర్స్, ప్రొప్రైయిటర్: శ్రీ కుంచాల వెంకటరావు, డి.నెం.2-14, సర్వే నెం.297/2సి, ఇంకొల్లు రోడ్డు, నూతలపాడు పంచాయితీ, పర్చూరు మండలం, ప్రకాశం జిల్లా.
2. శ్రీ కుంచాల వెంకటరావు, డి.నెం.2-14, సర్వే నెం. 297/2సి, ఇంకొల్లు రోడ్డు, నూతలపాడు పంచాయితీ, పర్చూరు మండలం, ప్రకాశం జిల్లా
3. శ్రీ తన్నీరు వెంకటరావు, తండ్రి: సుబ్బయ్య, డి.నెం.4-192, పూసూరు గ్రామం, యద్దనపూడి మండలం, ప్రకాశం జిల్లావార్ల నుండి రాబట్టుకొనుటకు ఇ-వేలం ద్వారా అమ్మకం చేయుటకు నిర్ణయించినారు.

వేలం తేది మరియు సమయం : 28-03-2023, మ॥. 03.00 గ॥ల నుండి సా॥.04.00 వరకు

రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ నియమాలు మరియు అమ్మకం నియమ నిబంధనల కొరకు చూడండి https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp మరియు "లాగిన్ మరియు రిజిస్ట్రేషన్ కొరకు బయర్ గైడ్" ను క్లిక్ చేయండి.

షెడ్యూలు ఆస్తి వివరములు

ప్రకాశం జిల్లా, పర్చూరు మండలం, నూతలపాడు పంచాయితీ, ఇంకొల్లు రోడ్డు, సర్వే నెం.297/2సి, బ్లాక్ నెం.2, డి.నెం.2-14 వద్ద 194.5 చ॥గ॥లు విస్తీర్ణం గల స్థలము నందు నిర్మించబడిన రెండు అంతస్తుల భవనం యావత్తు ఆస్తి శ్రీ కుంచాల వెంకటరావు గారికి చెందినది. హద్దులు : తూర్పు : ఎన్.ఎస్.పి.మైనర్ కెనాల్, పడమర : ఆర్ & బి రోడ్డు, దక్షిణం : కుంచాల ఏడుకొండలు గారి స్థలం ఉత్తరం : వల్లభరెడ్డి శ్రీనివాసరెడ్డి గారి స్థలం.

రిజర్వ్ ధర: రూ.20,18,000/- | ధరావత్తు : రూ.2,01,800/-

బిడ్డర్లు అమ్మకమునకు సంబంధించిన నియమ నిబంధనల కొరకు మరియు ఇతర వివరాల కొరకు ఇ-వేలంలో పాల్గొనడానికి తమ బిడ్‌లు దాఖలు చేసేముందు వెబ్‌సైట్ www.unionbankofindia.co.in మరియు www.mstcecommerce.com (Common Landing platform for E-Auction of Bank Properties) చూడవలసినదిగా సూచించడమైనది. అధీకృత అధికారి వారి పరిజ్ఞానం మేరకు ఆస్తిపై ఎటువంటి ఎన్‌కంబరెన్స్‌లు లేవు. ఆసక్తి గల బిడ్డరు వేలం యొక్క పూర్తి వివరములు మరియు ఆస్తి తనిఖీ చేసుకొనేందుకు బ్రాంచ్ మేనేజర్ శ్రీ కె వెంకటరావు గారిని తేది.23.03.2023 న సంప్రదించవచ్చును. సంప్రదించవలసిన మొబైల్ నెం.9966226664(మొబైల్), ఇ-మెయిల్ : ubin0804517@unionbankofindia.bank

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) / రూల్ 9(1)ల ప్రకారం చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం నోటీసుగా ప్రకటన పై లోనుకు సంబంధించిన ఋణగ్రహీత(ల)కు, హామీదారు(ల)కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) రూల్ 9(1)ల క్రింద పైన తెలిపిన తేదీన వేలం అమ్మకం జరుపబడునని తెలియజేస్తూ ఇచ్చిన ప్రకటనగా కూడా పరిగణించవలెను.

ప్రదేశం : పూసూరు | సం/-అధీకృత అధికారి,
తేది : 03.03.2023 | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పూసూరు బ్రాంచ్

Union Bank యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
కర్నూలు రోడ్డు బ్రాంచి, ఒంగోలు
E Mail : ubin0563030@unionbankofindia.bank

ఇ-వేలం అమ్మకం ప్రకటన (స్థిరాస్తి అమ్మకం కొరకు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ వేలం అమ్మకం నోటీసు

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ సాధారణ ప్రజానీకానికి మరియు "ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)"లకు ప్రత్యేకంగా తెలుపునది ఏమనగా, సెక్యూర్డు క్రెడిటర్ తనఖాలో / ఛార్జీలో ఉన్న దిగువ తెలిపిన స్థిరాస్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కర్నూలు రోడ్డు బ్రాంచ్, ఒంగోలు (సెక్యూర్డ్ క్రెడిటర్) అధీకృత అధికారిచే దిగువ ఋణగ్రహీతలు & హామీదారుల నుండి భౌతికంగా స్వాధీనం తీసుకొనబడినవి, వాటిని సెక్యూర్డు క్రెడిటర్ "ఎక్కడ ఉన్నది అలాగే" "ఏది ఉంటే అది & ఎక్కడ ఏది ఉన్నా అలాగే" పద్ధతిలో తేది.28.03.2023 న యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కర్నూలు రోడ్డు బ్రాంచ్, ఒంగోలు కు చెల్లించవలసిన బకాయి సొమ్ము తేది.01.03.2023 నాటికి రూ.33,99,815.35 పై (అక్షరాల ముప్పై మూడు లక్షల తొంభై తొమ్మిది వేల ఎనిమిది వందల పదిహేను రూపాయల ముప్పై ఐదు పైసలు మాత్రమే) + వడ్డీ & ఇతర ఖర్చులతో సహా సదరు మొత్తం

ఋణగ్రహీత(లు)/సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు) :

1) మెస్సర్స్ సాయి ఎ ఎస్ ఆర్ ఫర్నీచర్ & హోమ్ నీడ్స్, ప్రొప్రైయిటర్ : పట్టిగుంట బ్రహ్మానంద రెడ్డి, 15/296, ట్రంక్ రోడ్డు, మిరియాలపాలెం సెంటర్, ఒంగోలు, ప్రకాశం జిల్లా-523001.
2) శ్రీ పట్టిగుంట బ్రహ్మానంద రెడ్డి, తండ్రి: అంజి రెడ్డి, డి.నెం.1-39-45, గాంధీ నగర్, వైకుంఠ పురం, చీరాల మున్సిపాలిటీ.
3) శ్రీ భవనం వెంకట్ రెడ్డి, తండ్రి: లక్ష్మణ రెడ్డి, సుబ్బారెడ్డి పాలెం, పూసపాడు, ఇంకొల్లు మండలం, ప్రకాశం జిల్లా వార్ల నుండి రాబట్టుకొనుటకు ఇ-వేలం ద్వారా అమ్మకం చేయుటకు నిర్ణయించినారు.

వేలం తేది మరియు సమయం : 28-03-2023, మ॥. 03.00 గ॥ల నుండి సా॥.04.00 వరకు

రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ నియమాలు మరియు అమ్మకం నియమ నిబంధనల కొరకు చూడండి https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp మరియు "లాగిన్ మరియు రిజిస్ట్రేషన్ కొరకు బయర్ గైడ్" ను క్లిక్ చేయండి.

షెడ్యూలు ఆస్తి వివరములు

ప్రకాశం జిల్లా (ప్రస్తుతం బాపట్ల జిల్లా), చీరాల మున్సిపాలిటీ వైకుంఠపురం, గాంధీ నగర్, టి.ఎస్.నెం.9/5, డోర్ నెం.1-36-45, సర్వే నెం.200/5 వద్ద గల 293.33 చ॥గ॥లు విస్తీర్ణంలోని భూమి & నివాసయోగ్యమైన ఇల్లు శ్రీ పట్టిగుంట బ్రహ్మానంద రెడ్డి, తండ్రి. అంజి రెడ్డి గారికి చెందినది. హద్దులు : తూర్పు : వి. చంద్ర & ఇతరుల ఆస్తి, పడమర : ఎమ్. వెంకట సుబ్బమ్మ & ఇతరుల ఆస్తి, ఉత్తరం : మున్సిపల్ బజార్, దక్షిణం : వి. రాములు & ఇతరుల ఆస్తి.

రిజర్వ్ ధర: రూ.16,24,000/- | ధరావత్తు : రూ.1,62,400/-

బిడ్డర్లు అమ్మకమునకు సంబంధించిన నియమ నిబంధనల కొరకు మరియు ఇతర వివరాల కొరకు ఇ-వేలంలో పాల్గొనడానికి తమ బిడ్‌లు దాఖలు చేసేముందు వెబ్‌సైట్ www.unionbankofindia.co.in మరియు www.mstcecommerce.com (Common Landing platform for E-Auction of Bank Properties) చూడవలసినదిగా సూచించడమైనది. అధీకృత అధికారి వారి పరిజ్ఞానం మేరకు ఆస్తిపై ఎటువంటి ఎన్‌కంబరెన్స్‌లు లేవు. ఆసక్తి గల బిడ్డరు వేలం యొక్క పూర్తి వివరములు మరియు ఆస్తి తనిఖీ చేసుకొనేందుకు బ్రాంచ్ మేనేజర్ శ్రీమతి జి. హిమ బిందు గారిని తేది.23.03.2023 న సంప్రదించవచ్చును. సంప్రదించవలసిన మొబైల్ నెం.9000595715 (మొబైల్), ఇ-మెయిల్ : ubin0563030@unionbankofindia.bank

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) / రూల్ 9(1)ల ప్రకారం చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం నోటీసు ఈ ప్రకటన పై లోనుకు సంబంధించిన ఋణగ్రహీత(ల)కు, హామీదారు(ల)కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) రూల్ 9(1)ల క్రింద పైన తెలిపిన తేదీన వేలం అమ్మకం జరుపబడునని తెలియజేస్తూ ఇచ్చిన ప్రకటనగా కూడా పరిగణించవలెను.

ప్రదేశం : ఒంగోలు | సం/-అధీకృత అధికారి,
తేది : 06.03.2023 | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కర్నూలు రోడ్డు బ్రాంచ్, ఒంగోలు